BHARATH SAMACHAR DIGITAL

14, సెప్టెంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

# అవమానకర స్థితిలో వీరభద్రస్వామి విగ్రహం.. పట్టించుకోని పాలకులు



**భారత్ సమాచార్, నిజామాబాద్**: బోధన్ పట్టణంలోని బైపాస్ బాబా గార్డెన్ రోడ్డులో ఉన్న శ్రీ వీరభద్రస్వామి విగ్రహం అవమానకర పరిస్థితిలో కనిపిస్తోంది. ఆలయం లేని ఈ శిలాస్థితి విగ్రహం చుట్టూ ప్లాస్టిక్ కవర్లు, చెత్త, అర్ధచేతనంగా పడేసిన ఎముకలు వంటి దృశ్యాలు ప్రత్యక్షమవుతున్నాయి. ఇది శ్రద్ధాభక్తులతో కూడిన హిందూ సంస్కృతికి తూట్లు పొడుస్తోంది. పట్టణ అభివృద్ధిలో ముందున్న బహుధాన్యపురం (బోధన్) లో ఇలాంటి దయనీయ దృశ్యం ఆలోచనకు గురి చేస్తోంది. పౌరులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ స్థితిని పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. ఆలయ నిర్మాణం, పరిశుభ్రత నిర్వహణ ద్వారా ఈ పవిత్ర విగ్రహానికి గౌరవం కల్పించాలని స్థానికులు కోరుతునర్నారు. సమాజంలో ఆధ్యాత్మికతకు స్థానం ఉండాలంటే ఇలాంటి ప్రదేశాలకు సంరక్షణ కల్పించాలని బోధన్ పట్టణ వాసులు కోరుతున్నారు.

© 2025 Bharath Samachar